నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
15 జూలై 2025


# యూరియా కావాలంటే ఇతర ఎరువులు కొనాల్సిందే

- యూరియా కోసం రైతుల ఆందోళన
- డీలర్లకు అండగా అధికారులు



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జులై 14 :** మండలంలో యూరియా కోసం రైతుల ఆందోళన. డీలర్ల వద్ద దాదాపు 10వేల బస్తాల యూరియా నిల్వ ఉన్నప్పటికీ, రైతులకు అందుబాటులోకి రాకుండా వ్యవసాయ అధికారి పట్టించుకోకుండా ఉండడం రైతులను తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఎండ వానను లెక్కచేయకుండా రైతులు, మహిళలు రోడ్డుపై నిలబడి యూరియా కోసం వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమాచారం మండల వ్యవసాయ అధికారికి తెలిసినప్పటికీ ఆమె పట్టించుకోకపోవడం దురదృష్టకరం. జిల్లా కలెక్టర్ స్పందించి ముడి నిల్వల్ని బయటకు తీయించాలని రైతులు కోరుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందజేసేలా అధికారులందరూ తక్షణం చర్యలు తీసుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

### డీలర్లకు అండగా అధికారులు

ప్రైవేట్ డీలర్లకు వ్యవసాయశాఖ అధికారులు అండగా నిలుస్తుండడంతోనే వారు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ప్రైవేట్ డీలర్ వద్ద 10 వేల యూరియా బస్తాలున్నప్పటికీ వాటిని విక్రయించక పోవడంతో పీఏసీఎస్‌తో ఆగ్రోస్ కేంద్రాల వద్ద మేము రోజంతా లైన్లు కడుతున్నాం. యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు అవసరం మే-రకు యూరియా పంపిణీ చేసేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### యూరియా కావాలంటే.. ఇతర రసాయనాలు కోనాల్సిందే

ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటూ వస్త్ర, వస్తూ తయారీ కంపెనీలు వినియోగదారులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇది సాధారణంగా జరిగేది కానీ ఎరువులు కంపెనీలు డీలర్లు మాత్రం పురుగుమందులు కొంటేనే యూరియా అందిస్తామంటూ షరతులు పెడుతున్నారు అంటూ రైతులు ఎరువుల షాపుల ముందు ఆందోళన చేస్తున్నారు.

# ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవ వేడుక

### ఉత్సాహంగా గోరింటాకు వేడుక



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 14 :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బికె రెడ్డి, శేషాద్రి నగర్ కాలనీవాసులలో సోమవారం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవ వేడుకని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేషాద్రి నగర్ ప్రసన్న ఆనంద్ కుమార్ గౌడ్ ఇంటి ఆవరణలో ఈ వేడుకను సాంప్రదా రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బికే.రెడ్డి కాలనీ మాజీ కౌన్సిలర్ శ్రీమతి ప్రసన్న ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..ఇది సంప్రదాయ ఉత్సవమని, మహిళకు గోరింటాకు ఎంతో ప్రీతికరమని ఆమె అన్నారు. ఆషాడం మాసం అంటే వర్షాకాలం ఆరంభం దీంతో క్రిమి కీటకాలు అంటువ్యాధులు పెరిగే అవకాశం ఉంటుందని మరి ముఖ్యంగా పనుల్లో మునిగితేలే మహిళల చేతులు కాలు ఎప్పుడూ తడిగానే ఉంటాయి దీంతో త్వరగా వ్యాధుల బారిన పడుతుంటారన్నారు. అందుకోసమే గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఇన్స్ సెక్షన్ దరిచేరదన్నారు. గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉంటుందని ఆయుర్వేదంలో చెబుతున్నారన్నారు. అంతే కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచి రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఈ సమయంలో గోరింటాకు పెట్టుకొని వేడుక జరుపుకుంటారన్నారు. ప్రతి ఒక్క ఆచారం వెనుక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. శరీరంలో ఉన్న అధికమైన వేడిని గోరింటాకు తగ్గిస్తుందన్నారు. శరీర తత్వాన్ని అనుసరించి లేత నారింజరంగు, ముదురు ఎరుపు రంగులో ఈ గోరింటాకు పండుతుందన్నారు. గోరింటాకులో ఉన్న ఔషధ గుణం పిప్పిగోళ్ళని, గోరుచుట్టుని రాకుండా నివారించే అవకాశం ఉందన్నారు. కాళ్ల వేళ్ళ, గోళ్ళ మధ్యలో మట్టిచేరితే గోరింటాకు పెట్టుకుంటే మట్టి అంతగా అంటుకోకుండా ఉంటుందన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల గోళ్ళకి లాగానే జట్టుకీ కూడా రంగులు ఇస్తుందన్నారు. సహజమైన మంచి కండిషనర్ గా గోరింటాకు పని చేస్తుందన్నారు. గోరింటాకు మన శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బికే.రెడ్డి, శేషాద్రి నగర్ కాలనీవాసులు ప్రసన్న , కే.కవిత,రమ, శోభ, సుజాత తదితర మహిళలు యువతులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### పేట జిల్లా భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 14, ( ఇమామ్ సాబ్) :** చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజకుమార్ రెడ్డి హామీనిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సికిల్ గేరి లో పని చేస్తున్న చేనేత కార్మికులను ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి సోమవారం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు చాలీచాలని జీతాలు వస్తున్నాయని, దీంతో కుటుంబం గడవడం కష్టంగా మారిందని రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తమకు పింఛన్లు రావడం లేదని, తమ పిల్లలు చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారని తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని వారు కోరారు.

### చేనేత కార్మికులకు అండగా ఉంటాం

చేనేత కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. నారాయణపేటలో చేనేత కార్మికులు ఎంతో దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారని, పూట గడవడం కూడా కష్టంగా ఉందని అన్నారు. నారాయణపేటలో చేనేత వృత్తిపై ఆధారపడి పని చేస్తున్న కొందరు మహిళా కార్మికులకు ఇప్పటికీ ప్రభుత్వం నుండి పింఛన్లు అందడం లేదని తన ముందు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు వారి పిల్లల చదువుల కోసం తమ ఫౌండేషన్ ఎల్లవేళల కృషి చేస్తుందని భరోసా కల్పించారు. అనంతరం చేనేత కార్మికులు వారు తయారుచేసిన దండ, శాలువాతో రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులతో పాటు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, వెంకటరావు, హన్మంతు ముదిరాజ్, వై.సంతోష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, మన్నె గోపాల్, నర్సింహ, కృష్ణ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కురుమల అభివృద్ధికి కురుమ సంఘ నాయకులు కృషి చేయాలి

### కొత్తపల్లి కురుమ సంఘం ఎన్నిక



**నేటి సాక్షి ప్రతినిధి శంకర్పల్లి న్యూస్ :** కురుమల అభివృద్ధికి కురుమ సంఘ నాయకులు కృషి చేయాలని శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య పిలుపునిచ్చారు. శంకర్పల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్ సమక్షంలో కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. కొత్తపల్లి గ్రామ కురుమ సంఘ అధ్యక్షుడుగా ఒగ్గు విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడిగా ఒగ్గు ప్రశాంత్, మరియు సోమని కుమార్, ప్రధాన కార్యదర్శిగా తుత్తురు జంగయ్య, కార్యదర్శులుగా ఒగ్గు ప్రకాష్, మొండ్యాగు రాజేందర్, కోశాధికారిగా సోమని నందకిషోర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బండిమీద వెంకటయ్య మాట్లాడుతూ ఈ విధంగా గ్రామ గ్రామాన కురుమ సంఘం కమిటీలు ఏర్పాటు చేసి కురుమల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ కు జలకళ

### 24.3 ఫీట్ల చేరిన నీటిమట్టం..



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 14 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ భారీ నీటిపారుదల ప్రాజెక్టులో సోమవారం నీటి నిల్వ స్థోమత 24.3 ఫీట్లకు చేరింది. గత కొన్ని రోజులుగా జూరాల నుండి కృష్ణా జలాలను కోయిల్ సాగర్ కు తరలిస్తుండడంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కృష్ణా జలాలు తరలిస్తుండటంతతో కోయిల్ సాగర్ కు జలకళ వచ్చింది. దీంతో వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు కోయిల్ సాగర్ ను చూడడానికి ప్రాజెక్టు వద్దకు తరలివస్తున్నారు. దీంతో ప్రాజెక్టు నీటితో కలకళలాడుతుంది.

# ఎంపీ జన్మదినం సందర్బంగా రోగులకు పండ్ల పంపిణీ




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ రాజకీయ ఉద్దండుడు, సీనియర్ కాంగ్రెస్ అగ్ర నాయకుడు, క్రమశిక్షణ కు మారుపేరైన క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నిరాడంబరుడు, నిగర్వి రాజకీయాలకు పెట్టింది పేరైన కుటుంబంలో జన్మించిన మా అభిమాన నాయకుడు నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి గారి 75వ జన్మదిన సందర్భంగా ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ తాలూకా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జోగుల రవి ఆధ్వర్యంలో ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ రాధిక గారితో కలిసి అందించారు...అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలతో బర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో నాయకులు ఇటిక్యాల శాంతన్న, పుటన్ దొడ్డి మందా జగన్నాథ్, నాగన్న, రవి, పలువురు పాల్గొన్నారు...

# ఘనంగా మల్లు రవి జన్మదిన వేడుక

### శుభాకాంక్షలు తెలిపిన గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి అందరికీ పంచుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని నాగర్ కర్నూలు పార్లమెంటు అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు అవగాహన సదస్సు

### ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రామారెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 14,( ఇమామ్ సాబ్ ) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్వాడ ఆధ్వర్యం లో సోమవారం నాడు అప్పంపల్లి గ్రామం నందు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో వై. వెంకట్రామి రెడ్డి గారి అధ్యక్షతన ఎప్ పి ఓ సభ్యత్వ అవగాహణ సదస్సు కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో కె. వెంకట్రాములు సెక్రెటరీ, అప్పంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ రైతులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమం నందు కొద్దీ మంది రైతులు సభ్యత్వ రుసుము రూ, 2000 /-చెల్లించడం జరిగింది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# సీఎం రేవంత్ రెడ్డి, పేట ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

## పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 14, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం 42 శాతం బిసి రిజర్వేషన్లు మంజూరు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణిక రెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిచ్చినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏ ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, మండల నాయకులు ఆంజనేయులు, టైసన్ రాఘవేంద్ర, రామకృష్ణారెడ్డి, పెంట మీది రాఘవేంద్ర, పి రఘు, చెన్నయ్య, గ్రూప నర్సింలు, ఎల్ నాగరాజు, రామకృష్ణ, బొంత మొగులయ్య, గోవర్ధన్, అన్వర్ సాదాద్, సురేందర్ గౌడు, సూర్య ప్రకాష్ ఆనంద్ కుమార్, గొల్ల రాజు, ఎల్. రాములు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం తహశీల్దారుగా మధుసూదన్ రావు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** రామచంద్రపురం మండల రెవెన్యూ తహశీల్దారుగా మధుసూదన్ రావును జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు నియమిస్తూ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రామచంద్రాపురం మండల రెవెన్యూ తహశీల్దార్ గా పనిచేసిన కే వెంకటరమణ జూన్ 30వ తారీఖున ఉద్యోగ విరమణ పొందారు. అప్పటినుండి రామచంద్రాపురం మండలానికి తహశీల్దార్ లేకపోవడంతో రైతులు, ప్రజలు, విద్యార్థులు పలువురు వివిధ ధృవ పత్రాల కోసం ఎదురుచూస్తూ ఉండేవారు. దీంతో ఆదివారం చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) స్పందించి 24 గంటల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ లతో చర్చించి కలెక్టరేట్లో పని పనిచేస్తున్న మధుసూదన్ రావును ఆర్ సి పురం తహశీల్దార్గా నియమించారు. మధుసూదన్ రావు సోమవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలోని ఉద్యోగ ఉద్యోగస్తులు తహశీల్దారుకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. తహశీల్దార్ నియామకం విషయంపై వెంటనే స్పందించి తహశీల్దారును నియమించినందుకు ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్ ( నాని)కి మండల ప్రజలు, విద్యార్థులు, రైతులు, అభినందనలు తెలియజేస్తున్నారు.

# నేడు దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన..



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 14 :** దేవరకద్ర నియోజకవర్గంలో మంగళవారం ఆయా మండలాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నుండి ఆయకట్టు పంట పొలాలకు నారాయణ పేట్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డితో కలసి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని ఎమ్మెల్యే విడుదల చేయనున్నారు. అలాగే 11గంటలకు దేవరకద్ర మండలం గూరకొండ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. 12 గంటలకు దేవరకద్ర మండలం గద్దె గూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో కూడా పాల్గొని, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల%డ% మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయి కోరారు.

# ధన్వాడ మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సుధాకర్ రెడ్డి ఎన్నిక



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 14, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడు గా చీరాల సుధాకర్ రెడ్డిని సోమవారం నాడు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అనంతరం చీరల సుధాకర్ రెడ్డి కి పూల మాల తో మరియు శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ,మిత్ర బృందం, ఒగ్గు వెంకట్రాములు, రియజుద్దీన్, కెంచే నరేందర్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, జట్ల ఆనంద్ కుమార్, నరేందర్ గౌడ్, రెహ్మాన్ ఖాన్, వెంకటాపురం రాము గౌడ్, వెంకటాపురం గోపి, కెంచే నరసింహ, వెంకటాపురం లక్ష్మయ్య,

# తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ, 15 వేల చెక్కు పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 14, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ముస్తాపేట గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను నూతన బోరు కోసం రూ. 15వేల చెక్కును అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వరంలో సోమవారం అందజేశారు. ముస్తాపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 14, ( ఇమామ్ సాబ్ ) :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారుల పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.సోమవారం రోజు డీఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 06 మంది ఫిర్యాదులను డీఎస్పీ నల్లపు లింగయ్య పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు, ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు.

# నేడు కోయిల్ సాగర్ ప్రాజెక్టు నీటి విడుదల

## హాజరవుతున్న దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు





**నేటి సాక్షి, దేవరకద్ర జులై 14 :** మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ నుండి మంగళవారం ఆయకట్టుకు సాగునీటిని వదలనున్నారు. వర్షాలు అంతగా కురువనప్పటికీ జూరాల ప్రాజెక్టు నుండి కృష్ణా జలాలను గత కొన్ని రోజులుగా కోయిల్ సాగర్ కు తరలిస్తున్నారు. దీంతో ప్రాజెక్టులో కృష్ణా జలాలు వచ్చే చేరాయి. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. అయితే ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 24.3 ఫీట్లకు చేరింది. దీంతో ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగానే ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు నీటిని వదలనున్నారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, పర్ణిక రెడ్డి హాజరవుతున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతి నిధులు, రైతుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయకట్టుకు సాగునీటిని ఎమ్మెల్యేలు వదలనున్నారు. దీనికి గాను సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరడంతో కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నిండుకుం దను తలపిస్తుంది. ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తుండటంతో సంబంధిత రైతులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. ప్రాజెక్టు నీటిని వదిలితే రైతులు ముమ్మరంగా సేద్యం పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# ఆర్ పి లత పై విచారణ చేసి డబ్బులు రికవరీ చేయాలి

- లత కు సహకరించిన అవినీతి బ్యాంక్ సిబ్బంది
- మెప్మా అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సిపిఐ, వైసీపీ డిమాండ్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** డ్వాక్రా సంఘాల పర్యవేక్షకురాలుగా ఉన్న ఆర్పి (రిసోర్స్ పర్సన్) లత పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపించి డబ్బులు రికవరీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త భూమన అభినయ రెడ్డి డిమాండ్ చేశారు . సోమవారం బైరాగి పట్టెడ లో ఉన్న డ్వాక్రా సంఘాల కు రుణాలు మంజూరు చేసే ఇండియన్ బ్యాంక్ ఎదుట డ్వాక్రా సంఘాల సభ్యులతో సిపిఐ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఆర్పి లత పేదల కష్టార్జితంతో పొదుపు చేసుకుంటూ బ్యాంకు ద్వారా రుణాలు పొందుతున్న పేద మహిళల డబ్బులు బ్యాంకు పేరుతో రబ్బర్ స్టాంప్ తయారుచేసుకొని ప్రతి నెల 34 సంఘాలకు చెందిన డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా తినేస్తూ మోసం చేస్తున్న బ్యాంకు అధికారులు సూసి చూడనట్టు వ్యవహరించడం వల్ల మెప్మా అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడం వల్ల ఆర్పి లత కోటి రూపాయలకు పైగా పేద మహిళల డబ్బు తినేసిందని లతాకు సహకరించిన బ్యాంకు అధికారులు పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు తిరుపతి నగరంలో సుమారు 5250 డ్వాక్రా సంఘాలు నడుస్తుండగా తిరుపతి మూడవ డివిజన్లోనే డ్వాక్రా సంఘాలు ఒక క్లస్టర్ గా ఏర్పడి సంఘాల నిర్వహిస్తున్నారు. ఆ సంఘాల డబ్బుల ను బ్యాంకులో జమ చేస్తామని పేరుతో ప్రతి సంఘం నుండి సుమారు లక్ష రూపాయలు వసూళ్లు చేసి బ్యాంకుకు జమ చేయకుండా సంఘాల లీడర్లకు తను సొంతంగా తయారు చేసుకున్న డూప్లికేట్ రబ్బర్ స్టాంప్ ను బ్యాంకు డిపాజిట్ ఫామ్ పై ముద్రించి క్యాషియర్ సంతకం ఆమె పెట్టి గ్రూప్ సభ్యులకు అందించి కట్టినట్టుగా చూపించి సంవత్సర కాలం పాటు మోసం చేస్తూ వచ్చిందని ఈ మోసాన్ని ఎందుకు బ్యాంకు వారు గానీ గుర్తించలేకపోయారు సమాధానం చెప్పాలని వారి డిమాండ్ చేశారు తక్షణమే 34 సంఘాలకు చెందిన డబ్బులను తిరిగి బ్యాంకుకు రికవరీ చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అలాగే తిరుపతి నగరంలో అన్ని సంఘాల పైన సమగ్ర డేగ కన్ను వేసి ఇతర ఆర్పీలు ఇలాంటి మోసాలకు పాల్పడకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు అనంతరం బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు చేయడంతో డి.ఎస్.పి ప్రసాద్ ఆధ్వర్యంలో బ్యాంక్ అధికారులు మెప్మా అధికారులు సిపిఐ నాయకులు వైసిపి నాయకులు తో చర్చించి పేద మహిళలకు న్యాయం జరిగేలాగా చూడాలని బ్యాంకు అధికారులకు మా అధికారులకు పోలీసులు సరైన సూచనలు చేశారు బ్యాంక్ మేనేజర్ మరియు మెప్మా సీఈఓ లు మహిళలకు లతా తినేసిన డబ్బులు రికవరీ చేసి మీ అప్పులకు జమ చేస్తామని అలాగే లతాకు సహకరించిన బ్యాంకు సిబ్బంది, మెప్మా సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ , ఉదయ్ కుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు సిహెచ్ శివకుమార్ ప్రవీణ్ కుమార్, హరి కృష్ణ, అల్లాబక్షు, జే నాగరాజు, ఎం ఆర్ బాబు, చంద్రారెడ్డి, జనార్ధన్, దండు బాబు , సి రత్నమ్మ విజయ ప్రమీల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మల్లం రవి చంద్ర రెడ్డి , పసుపులేటి సురేష్ వెంకటేష్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం
15 జూలై 2025




# కామిక్ పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందిస్తాయి


## ఏ ఎమ్ ఓ విద్యాసాగర్



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 14, ( ఇమామ్ సాబ్ ) :** ఈనెల 14 జులై 2025 నాడు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నారాయణపేట యందు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీఈఆర్టీ పాపులేషన్ సెల్ వారి ఆదేశాల మేరకు కామిక్ రైటింగ్ పోటీల నిర్వహణ జరిగింది. ఇందులో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతి , సింధు పి ఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ కోటకొండ రెండవ బహుమతి, కృష్ణవేణి జడ్పీహెచ్ఎస్ జాజాపూర్ మూడో బహుమతి శివలీల గవర్నమెంట్ హై స్కూల్ మార్కెట్ లేన్ లు పొందారు. మొదటి బహుమతికి 500 రూపాయలు, రెండవ బహుమతికి 300 రూపాయలు, 3వ బహుమతికి 200 రూపాయలు చొప్పున నగదు బహుమతితో పాటుగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంఓ శ్రీ విద్యాసాగర్ గారు మాట్లాడుతూ సమాజం లో నేటి విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తమ చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్య పరచాలని తెలియజేశారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వెనక గల ఉద్దేశం కూడా అదే అన్నారు. కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎంఈఓ నారాయణపేట, ఎస్ ఓ శ్రీనివాస్ భానుప్రకాష్ , హెచ్ఎం సత్యనారాయణ సింగ్, కనకప్ప గార్లు పాల్గొన్నారు అలాగే విద్యార్థులు అందరికీ సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

# ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ఆపండి

## డీకే అరుణమ్మ కు వినతి



**నేటిసాక్షి,నారాయణపేట, జులై 14, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ భూమితో పాటు మున్సిపల్ స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేసి అక్రమంగా ప్లాట్లను విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకొని భూకబ్జాలను ఆపాలని వీహెచ్ పీ, ఆర్ఎస్ఎస్, హిందు వాహిని ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణమ్మకు వినతి పత్రం అందజేశారు. మక్తల్ పట్టణంలోని సర్వే నెంబర్లు 34, 35, 44లలో కోట్ల విలువైన స్థలాన్ని కాజేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ భూమిని కాజేసేందుకు గతంలో ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమ య్యారని, కానీ తాజాగా అధికార బలంతో కబ్జా చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి జి. బలరాంరెడ్డి, మల్లికార్జున్, భీమ్ రెడ్డి, భీమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

## కప్పాటి పాండురంగా రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. .తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బాచుపల్లిలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్ల నిర్మాణాని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఇందిరమ్మ కమిటి సభ్యులతో కలసి ముగ్గుపోయించి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ సొంతిల్లు నిర్మించుకోవడం అనేది ఎలాంటి వారికైనా ఒక అపురూపమైన కల.మరి పేదలకు సొంతిల్లు నిర్మించ ుకోవడం అనేది జీవితంలో చాలా పెద్ద కల. పేదలకు, గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు బాచుపల్లి గ్రామానికి ఇప్పటివరకూ 35 ఇళ్ళు మంజూరు అయ్యావని, మంజూరు అయిన వాటికి ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది అందులో 30 ఇండ్లు వరకు నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రాకమునుపు ఎన్నికల్లో ప్రతి పేదవాడికి రెండు పడకల గది నిర్మించి ఇస్తామని చెప్పి గత పది సంవత్సరాలలో మండలం ఏ ఒక్కరికి మచ్చుకకైనా కెసిఅర్ చెప్పినట్లుగా కాని ప్రభుత్వం ద్వారా రెండపడకల గది మంజూరు చేయలేదు ఇవ్వలేదు అని అన్నారు. కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ-ుమేరకు ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది అని పాండురంగా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేవులపల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడు యాలాల రాఘవేందర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, సభ్యులు అనేగౌని నవీన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తుల శ్రీశైలం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జంగిర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కటం దేవేందర్ గౌడ్, పగడాల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం మరియు గ్రామ పెద్దలు సిరిగిరి కిరణ్ కుమార్ చారి, కుమారి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ స్కూల్ హెడ్ మాస్టర్ గోవింద్ ట్రాన్స్ఫర్

- పిడిఎస్ యు విద్యార్థి సంఘం పోరాట ఫలితం.




**నేటి సాక్షి ప్రతినిధి షాబాద్ న్యూస్ :** షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ముందు ధర్నా నిర్వహించిన పిడిఎస్ యు, ఏబీవిపి, కాంగ్రెస్ పార్టీ , టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మరియు గ్రామస్తులు జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలకి వచ్చి రాజకీయ నాయకులు గ్రామస్తులు విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడి ఆరవ తరగతి విద్యార్థిని బూటుకాలితో తన్ని, కొట్టిన కారణంతో షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల హెడ్మాస్టర్ గోవింద్ నీ జిల్లా విద్యాశాఖ అధికారి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి వై.గీత, పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ హెడ్మాస్టర్ గోవింద్ పాఠశాలకు వచ్చినటువంటి పిఎం శ్రీ కింద వచ్చిన నిధులను ఏం చేశారో సమాధానం చెప్పాలి అని అన్నారు. పాఠశాల స్కావెంజర్కు వచ్చిన జీతం మూడు నెలలకు 12000 వస్తే 2700 ఇచ్చి మిగతావి తీసుకున్నాడు. పాఠశాలలో మహిళా ఉపాధ్యాయునీలు మూత్రశాల మరుగుదొడ్లు వాడుకోవాలంటే ప్రధానో పాధ్యాయునికి ప్రతి నెల 150 రూపాయలు చెల్లించాల్సిందే. పాఠశాలలో ఉన్న ఫర్నిచర్ పాత పుస్తకాలు అన్నిటిని దొంగ దారిన అమ్ముకోవడం జరిగింది. గతంలో ఇతని పైన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్టు ఉంది. ఆడవాళ్ళని కూడా చిన్న చూపు చూస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇలా క్రిమినల్ మైండ్ తో ఉన్న హెడ్మాస్టర్ గోవింద్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి అన్ఫిట్ అని ఇలాంటి వ్యక్తిని వెంటనే విధుల నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పాఠశాలకు వస్తున్నటువంటి " పిఎం శ్రీ" ఫండ్స్ ఎక్కడికి పోయాయి, ఎన్.సి.సి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బుల లోంచి ఒక్కో విద్యార్థి నుండి 1000 రూపాయలు తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. డీఈవో ట్రాన్స్ఫర్ తో సరి పెడితే కుదరదని శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని ఈ విషయం పై జిల్లా విద్యాశాఖ అధికారి హెడ్ మాస్టర్ గోవింద్ పైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ ఇట్టి విషయం పైన విద్య కమిషన్ చైర్ పర్సన్ సీత దయాకర్ రెడ్డి గారికి కూడా పోస్ట్ ద్వారా కంప్లైంట్ పంపించడం జరిగింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం PDSU ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ గా డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు న్యాలట అశోక్, చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, నాయకులు మ్యాతరి అశోక్,

# భూ సమస్య పరిష్కరించండి



**నేటి సాక్షి, కోటపల్లి:** కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామ రైతులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో మా వ్యవసాయ భూములను 1952, 1954 సంవత్సరాల నుండి పట్టాలో ఉండి 1976 సంవత్సరం లో పట్టాలో ఉన్న మేము కాస్తు లోకి వచ్చినాము మా తాతల తండ్రులకు చదువు రాక పట్టా పేరు మారిన వ్యవహారం తెలవక చాలా రోజుల నుండి ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నాము. కానీ ఎమ్మార్వోలకు ఆర్డీవోలకు కలెక్టర్లకు వస్తున్నారు పోతున్నారు మా సమస్య పరిష్కారం కాలేదు. సర్వాయిపేట గ్రామంలో దాదాపు 300 ఎకరాల భూమి 250 మంది రైతులు సమస్య ఆ విలేజ్ కి రైతు బంధు లేదు రైతు భీమా లేదు ఎవరికన్నా బిడ్డ పెళ్లి చేద్దామంటే అమ్ముకునే పరిస్థితి లేదు దీనిని కొత్తగా వచ్చిన భూభారతిలో పరిష్కరించాలని గోడు వెళ్ళబోసుకున్నారు. కలెక్టర్ గారు శాంతంగా విని ఇంతకుముందు కలెక్టర్ గారు ఇచ్చిన ట్రిబనల్ తీర్పును పరిశీలించి న్యాయం చేయాలని ఆర్డీవో గారికి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల మాజీ ఎంపీపీ మంత్రి సురేఖ రామయ్య మరియు ఆ గ్రామ రైతులు మేకల పవన్ ఉప్పరి శీను, మెరుగు పోచమల్లు, దుర్గం వెంకట్ బక్షనాయక్ జరుపుల, నూరే నాయక్ దుర్గం బాపు, దుర్గం మల్లేష్ ,దుర్గం రామయ్య, కుమ్మరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండించిన బీసీ నాయకులు



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన బిసి బిడ్డ అయినా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పై దాడి హేమమైన చర్య అని ఇట్లాంటి దాడులు మున్ముందు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నేరటి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి, గర్వంద శేఖర్ గౌడ్ ఉపాధ్యక్షులు చెట్ల రాజు పుల్కం జలపతి చిన్నం తిరుపతి కార్యదర్శి గొల్లపల్లి రామచంద్రం బీసీ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కంబాల తిరుపతి తోడేటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# చేతి వృత్తుల స్టాల్ ప్రారంభం

## ఏఎంసీ చైర్ పర్సన్ రాధా లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 14, ( ఇమామ్ సాబ్) :** తెలంగాణ ప్రభుత్వం వందరోజుల ప్రణాళిక లో భాగంగా నేడు మక్తల్ పట్టణములోని రాంలీలా మైదానం లో మిత్రమా మహిళా సమఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతి వృత్తుల స్టాల్స్ ను ప్రారంభించిన. ఏఎంసి చైర్ పర్సన్ రాధా లక్ష్మారెడ్డి గారు ఇట్టి కార్యక్రమం లో చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తుందని అన్ని రంగాలలో మహిళ లకు పెద్దపిట వేస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ గారుమాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు బోయ రవికుమార్ ఏఎంసి డైరెక్టర్లు ఫయాజ్ గారు టీ నాగరాజు శ్రీనివాస్, కావాలి తప్ప కావాలి ఆంజనేయులు, జగ్గలి నరసింహ,మహిళా సమైక్య సభ్యులు మరియు మున్సిపాలిటీలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
మంగళవారం
15 జూలై 2025

# ట్రంక్ లైన్ పనులపై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి

## ట్రంక్ లైన్ పనులపై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రస్తుతం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయని ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి," అని అధికారులను ఆదేశించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో ఆరు చోట్ల ట్రంక్ లైన్ పనులు సాగుతున్నాయని, వీటి కోసం రూ. 5611 కోట్లు నిధులు ఖర్చవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ ప్రాంతాల్లో ట్రంక్ లైన్ పనుల పురోగతిపై సమీక్షించి, అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఎన్‌డిపి నాలా డీఈ అనురాధ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వేణుగోపాల్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వెంకన్న, వర్క్ ఇన్స్పెక్టర్లు, మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై అగ్రవర్ణాల కుట్ర

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య



**నేటి సాక్షి ప్రతినిధి శంకర్పల్లి న్యూస్ :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అగ్రవర్ణాలు, జాగృతి నాయకులు, ఎమ్మెల్సీ కవిత అనుచరులు కూట్ర పూర్వకంగానే దాడి చేశారని చేవెళ్ల నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా బండమీది వెంకటయ్య మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నపై దాడిని తీవ్రంగా ఖండించారు. తీన్మార్ మల్లన్నకు బీసీ సమాజం అండగా నిలబడుతుందన్నారు. తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో బీసీ నాయకులపై దాడులు చేస్తే అగ్రవర్ణ పార్టీలకు రాబోయే రోజుల్లో కనుమరు గైపోతాయని అన్నారు.

# తీన్మార్ మల్లన్నపై దాడిని ఖండించిన కోట రాజు గౌడ్



**నేటి సాక్షి న్యూస్ ప్రతినిధి/ శంకర్‌పల్లి :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై, క్యూ న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, శంకర్‌పల్లి మండల మిర్జాగూడ గ్రామ మాజీ వార్డు సభ్యుడు కోట రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ జన జాగృతి పేరుతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనుచరులు చేసిన దాడి సరైంది కాదన్నారు. మల్లన్న వ్యాఖ్యల పట్ల ఏమైనా అభ్యంతరం ఉంటే చట్టపరంగా ఆయన్ను ఎదుర్కోవాలి. అంతేకాని ఇలా రౌడీ మూఖలతో దాడి చేయించడం హత్య రాజకీయాలన్నారు. మొన్న మహాన్యూస్ పై దాడి, ఆదివారం మల్లన్న పై, క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేయడం ప్రజాస్వామ్యం కాదని, కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అనుసరిస్తామంటే నడవదని హెచ్చరించారు.

# పోలీస్ అకాడమీక్ ను ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** నూతనంగా ఏర్పాటు చేసుకున్న (సీవీ రెడ్డి) సీవీ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ అకాడమీక్ ను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, కళ్యాణ్,పెద్దవూర సైదులు, జంగారెడ్డి ,శ్రీధర్ డైరెక్టర్లు వెంకట్ చోళ, మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, జితేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# కమిటీ సభ్యులకు ఐడి కార్డులు

## తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ను సద్వినియోగం చేసుకోవాలి




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ జిల్లా డాన్సర్లు సద్వినియోగం చేసుకోవాలని సినీ లెజెండ్ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఎస్సార్ నగర్ లోని భాను వరల్డ్ స్టూడియోలో నల్గొండ జిల్లా డాన్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా డాన్స్ పోర్ట్ కమిటీ సభ్యులకు నల్గొండ జిల్లా డాన్స్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాత బోయిన శేఖర్ ఆధ్వర్యంలో ఐడి కార్డులను కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ అనేది జిల్లా రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశంలోనే ఉందని, దీని ద్వారా డ్యాన్సును ప్రొఫెషనల్ గా ఎంచుకున్న వారికి చాలా అవకాశాలు కల్పిస్తుందని వారన్నారు. అనంతరం గణేష్ మాస్టర్ ని నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సెక్రెటరీ కలకొండ రాము, జిల్లా ట్రెజరి వీరు, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకట్, ఏడు కొండలు, హనుమంతు, రాహుల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు



**నేటి సాక్షి చిలుకూరు మండల :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి పర్యటన సందర్భంగా చిలుకూరు మండల పోలీసులు బీఆర్ఎస్ పార్టీ చిలుకూరు మండల నాయకులను ముందుస్తుగా అక్రమ అరెస్టులు చేసి చిలుకూరు మండల స్టేషన్ కు తరలించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, అక్రమంగా ముందస్తుగా అరెస్టు చేయడాన్ని పార్టీ మండల అధ్యక్షుడు జానకి రామాచారి తీవ్రంగా ఖండించాడు. ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీపై కక్ష పూరకంగా వ్యవహరిస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక ఇలాంటి పనికిమాలిన చర్యలకు పాల్పడుతుందని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ అంటే భయం పట్టుకుంది కాబట్టే ముఖ్యమంత్రి పర్యటనకు ఆటంకం కలిగించే అవకాశం ఉందనే సమాచారం ఉందంటూ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడు అక్కినపల్లి జానకి రామాచారి ,మాజీ సర్పంచ్ తాలూరి శ్రీను ,జడ్పీ కోఆప్షన్ సభ్యులు జానిమియా , కాశయ్య, చిలుకూరు మాజీ ఎంపిటిసి బెల్లంకొండ నాగయ్య ,చిలుకూరు మండలం మైనార్టీ సేల్ అధ్యక్షుడు ఎస్ కె. జానీ పాషా, కార్యదర్శి మీరా,అల్లి ఉపేందర్ ,సిద్దల పిచ్చయ్య, మరిది సైదులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బకాయిలు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

## పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 14 :** సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిల విడుదలలో తాత్సారం చేస్తే ఏ మాత్రం సహించేది లేదని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవరకద్ర లోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, యు పి ఎస్ గుడి బండ, పి. ఎస్.మీనుగోని పల్లి, కె జి బి వి విద్యాలయాల్లో నిర్వహించిన పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చా రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ , దేవరకద్ర , కౌకుంట్ల మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘు వర్ధన్ రెడ్డి, పురెంధర్ రెడ్డి, జి.శ్రీకాంత్ యాదవ్, మొయిన్ లు ఆయా పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశాల్లో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయు లకు సంబంధించి మెడికల్ , సరెండర్, జి పి ఎఫ్ తదితర పెండింగ్ బకాయిలు సత్వరమే చెల్లించాలని, బదిలీలు , పదోన్నతులతో కూడిన షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం పై పి ఆర్ టి యు రాష్ట్ర నాయకత్వం పెద్ద స్థాయిలో ఒత్తిడి పెంచినట్లు తెలిపారు. ఈ విషయంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి బకాయిలు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధనయే ఏకైక లక్ష్యంగా పి ఆర్ టి యు పనిచేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి సంబంధించి అనేక జి.ఓ లు సాధించిన ఘనత పి ఆర్ టి యు కే దక్కుతుందని అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ లో సభ్యత్వం ఉపాధ్యాయులకు ఒక గొప్ప వరమని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద ఉపాధ్యాయ సంఘమైన పి ఆర్ టి యు అను నిత్యం ఉపాధ్యాయుల సంక్షేమమే ఊపిరిగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, దేవరకద్ర, కౌకుంట్ల మండలాల బాధ్యులు రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, పురెందర్ రెడ్డి, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఇంటి స్థలంపై... దళారుల కన్ను

## జైత్వారం గ్రామంలో పేదోడికి 20 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇంటి స్థలం




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని జైత్వరం గ్రామంలో గత 25 సం॥ క్రితం కాంగ్రెస్ హయంలో గ్రామంలోని కొంత మంది గ్రామ-స్తులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చారు అందులో ఒకరు కమ్మరి లక్ష్మయ్య . అతనికి రియంది సంతానం అందులో 6 గురు కుమారులు 2 కుమార్తెలు. కొన్ని అనివార్యా. కారణాల వల్ల ఊరు విడిచి హైద్రాబాద్ అంతుకు దేరువు కోసం వెళ్ళారు. వెళ్ళిన 2 సం॥ కాలంలో తిరిగి మళ్ళి రామంకి వచ్చారు. అందులో ఒక కుమారుడు మొదటి సంచి గ్రామంలోనే జీవనం కోనసాగిస్తు ప్నాడు. అయితే 25 సం౹౹ క్రితం. జె - ప్రభుత్వం ఇచ్చిన త రామ కంఠం ఇల్ల స్థలంను 175 గజాలు ఇప్పుడు నాది అంటూ సంగెం మహేందర్ 510 ముత్సాలు ముందుకు వచ్చాడు. అన్ని దాక్యుమెంట్స్ ని, మాజీ పట్పంచని విచారించగాం. అది మంజీ సర్పంచ్ అయిన అంజయ్య సంతకంను ఫోర్జరీ చేసి నకిలి పత్రాలను సృష్టించి ఆ మహేందర్ పేరు మీద రిజిసన్ చేయించుకున్నాడు. 25 సం౹౹ క్రితం మాకు ఇచ్చారు మేము ఎవ్వరికి అమ్మలేదు, అది మాది. మేము ఇల్లు కట్టుకుందాం. అని 2 సం౹౹ క్రితం బెన్మెంట్ కూడా కట్టాము అని కమ్మతి లక్ష్మయ్య, కోడాళ్ళు, కూమార్తె, కుమారులు చంపు చెప్పారు. అంతే అప్పుడున్న మంచి సర్పంచే అంజయ్య, ఇప్పుడు వున్న సెంటర్, రామంలోని పెద్ద మనుషులు మరియు గ్రామస్థులు మాటలలో - చెప్పడం జరిగింది. మరి ఈ స్థలం ఎవరిది? కమ్మలక్షయ్యుడు! సంగీం మహేంద్ర

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
15 జూలై 2025


# దివ్యాంగుల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సత్యం



**నేటి సాక్షి, కొడిమ్యాల జూలై 14:** సోమవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో కొడిమ్యాల గ్రామ పంచాయతీ ఆవరణలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం సహాయనిది నుండి వచ్చిన 50 వేల రూపాయల చెక్కును కొడిమ్యాల గ్రామానికి చెందిన బండారి మల్లేశ్వరి-శీను కుట్టు మిషన్ డిజైనింగ్ ఎంబ్రాయిడింగ్ ఎడిటింగ్ సెంటర్ కు సంబంధించిన సహాయ చెక్కును అందజేశారు, తరువాత ఇల్లు లేని నిరుపేదలకు మంజూరైనఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన పనులను పరిశీలించి,పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల లోపు రుణమాఫీ తీసుకున్న 25 లక్షల రైతులకు 21 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసిందని. రెండు వందలు యూనిట్ల ఉచిత కరెంటు ఇచ్చిందని. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తూ అలాగే 60 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించింది అని కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో మాట నిలబెట్టుకుని అతికొద్ది కాలంలోనే రేవంత్ సర్కార్ చేసిందని అన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో చొప్పదండి నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీకి యువత ముందుండి నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, కే డి సి సి చైర్మన్ మేనేని రాజా నర్సింగరావు. మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు. వార్డ్ నెంబర్.లు మాజీ ఎంపిటిసిలు. మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాలు రాస్తున్నందుకే టార్గెట్ చేశారా..?

- జర్నలిస్ట్ కేపీ కారు అద్దాలు ధ్వంసం
- పోలీసులకు ఫిర్యాదు చేయనున్న కేపీ



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** నిత్యం తన అక్షరాల ద్వారా అభ్యుదయాన్ని సృష్టిస్తూ జర్నలిస్టుగా నిజాలను నిర్భయంగా రాస్తూన్న ఎం.డి ఖాజాపాష (కేపీ) తార్ జీప్ కారు అద్దాలను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశారు. ఇటీవల పలు అంశాల మీద ఆసక్తికరమైన కథనాలను అందిస్తూ నిజాలు నిర్భయంగా రాస్తున్న జర్నలిస్ట్ కెపి వార్తల్లో నిలిచాడు. దీనితో అతనిపై అక్కసు తోనే ఎవరో ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని భావిస్తున్నారు. కేపీ ఇంటి పక్కన గల పార్కింగ్ స్థలంలో చాలా కార్లు పదుల సంఖ్యలో నిలబడి ఉంటాయి. కానీ ప్రత్యేకంగా కేపీ కారును మాత్రమే టార్గెట్ చేసి అద్దాలను పగలగొట్టారు. వాహనం వెనుక భాగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. 12 గంటలు దాటక సిసి ఫుటేజ్ లో నమోదైన అంశాలను పరిశీలిస్తే ఆ సమయంలో కుక్కలు కారు వద్దకు వచ్చి అరిచాయి. కారు అద్దాన్ని దోహదం చేసిన శబ్దాలు పెద్దగా వినిపించాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు. జర్నలిస్ట్ కేపీ వాస్తవాలు వెలుగులోకి తెస్తున్నందుకే తట్టుకోలేని కొందరు నాయకులు ఈ విధ్వంసానికి పాల్పడి ఉంటారని, వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. కాగా దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల కేంద్రంలో..పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్స్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. పెండింగ్ లోని రూ.8700 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై ర్యాలీ , రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరేండ్లుగా పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా విద్యార్థు లకు ఇవ్వాల్సిన నిధులపై ఎలాంటి ప్రకటన చేయకపో వడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల క్లాసులు నష్టపోతు న్నారన్నారు. ఇంత జరుగుతున్నా విద్యా వ్యవస్థ పట్ల రేవంత్రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. విద్యారంగానికి పెద్దపీట వేస్తామన్న రేవంత్రెడ్డి.. ఆచరణలో మాత్రం శూన్యమన్నారు. నేటికి విద్యారంగానికి మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ఎండి. సమీర్ , యశ్వంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి , చరణ్ గౌడ్, మాల చందు, బేగరి తేజ, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు చిరంజీవి, ప్రశాంత్, ఆకాష్, సోఫియాన్, మోసిన్, అజర్, వంశీ, సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



## యాల్ల అమర్ నాథ్ రెడ్డి

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** 2025 పీ ఆర్ టీ యు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు గ్రామం ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి.ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీ ఆర్ టీ యు సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలియజేశారు. భవిష్యత్తులో అన్ని రకాల జిపిఎఫ్, సరెండర్ , టి ఎస్ జి ఎల్ ఐ. పెండింగ్ బిల్లులు చెల్లించడానికి సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసిందన్నారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు వర్తించేటట్లు త్వరలో ఉత్తర్వులు విడుదలవుతాయని అన్నారు. 2024 సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంఘం ప్రాతినిధ్య%వా% చేసిందన్నారు . 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు అక్టోబర్ 10వ తేదీ నుంచి వేతనాలు చెల్లించే విధంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో పీ ఆర్ టీ యు సంఘ ప్రాతినిధ్యం మేరకు ఉత్తర్వులు విడుదల కావడం జరిగిందన్నారు . ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ కు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వ నిబంధన మేరకు జీవో.25,11 లకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పాఠశాల విద్యా సంచాలకులకు ప్రాతినిధ్య చేసిందన్నారు. బదిలీలతో కూడిన పదోన్నతులకు పీ ఆర్ టీ యు సంఘం కట్టుబడి ఉందని త్వరలోనే ఉత్తర్వులు విడుదల చేయడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు.మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలి. కేజీబీవీ టీచర్లకు ఆప్షనల్ హాలిడేస్ వాడుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యు గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్., రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చెన్న కరుణాకర్, సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నెని రత్నాకర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి, జిల్లా కార్యదర్శి నరేందర్ లక్ష్మణ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా పట్టుకున్న యువకులు

## ఎస్సై కి సమాచారం అందించిన యువకులు



**నేటి సాక్షి,వేమనపల్లి :** గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని సోమవారం నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ పట్టుకున్నారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం నెన్నెల మండలంలోని లంబాడితండాకు చెందిన ధరావత్ చందు ముల్కలపేట ఎస్టి కాలనీకి బైకుపై 43లీ.గుడుంబా తీసుకువచ్చి దాగామ బాపు అను వ్యక్తికి 40లీ.అప్పగించగా అదే సమయంలో కాలని యువకులు గమనించి బైకును పట్టుకోగా బాపు అట్టి మూటతో పరారు గాగా చందును పట్టుకొని ఎస్సైకి సమాచారం ఇవ్వడంతో ఎస్సై చేరుకొని తనిఖీ చేయగా చందు వద్ద ఆరు ప్యాకెట్లు దొరికాయని ఇట్టి బైక్ స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామంలోకి గుడుంబా రాకుండా అడ్డుకున్న ముల్కలపేట ఎస్టి కాలనీ యువకులను పోలీస్ స్టేషన్ పిలిపించి అభినందించారు.ఇలాగే పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోకి గుడుంబా రవాణా కాకుండా యువకులు,మహిళలు సహకరించాలని కోరారు.

# కురు పాండవ విద్యాభ్యాసం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం చుట్టు గుంట రామాపురం మహాభారత వార్షిక ఉత్సవాల్లో భాగంగా సోమవారం కురు పాండవ జననం హరికథను భాగవతారణి రాగయుక్తంగా పద్యాలు గానంతో పాటు నాట్యం చేస్తూ ఎంతగానో అలరించింది కురుపాండవులు ద్రోణాచారుల వద్ద విద్యాభ్యాసం కోసం చేరి విలువిద్యను అభ్యసిస్తూ ఉంటారు ఈ నేపథ్యంలో విలువిద్యలో బంతి లోతైన బావిలో పడడం దానిని అర్జునుడు చూసి తన విలువిద్యలో నైపుణ్యంతో చాకచక్యంగా వెలికి తీయడంతో ద్రోణాచరునికి అర్జునుడు ప్రియ శిష్యుడుగా కావడంతో ఆ కథను భక్తులకు చెవులకు ఇంపుగా వర్ణించారు అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ కార్య నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# తోటపల్లిలో అక్రమ ఇసుక డంపులు



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామ శివారులో మోయ తుమ్మెద వాగు నుంచి అక్రమంగా రవాణా చేసి డంపులుగా నిల్వ చేసిన ఇసుకను సోమవారం ఎస్సై బోయిని సౌజన్య గుర్తించారు. వెంటనే ఆ ఇసుకను రెవెన్యూ అధికారులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ప్రభుత్వ అనుమతులతో మాత్రమే ఇసుకను తీసుకెళ్లాలని, అనుమతి రసీదులు తప్పనిసరిగా తమ వద్ద ఉంచుకోవాలని ఆమె సూచించారు. అక్రమంగా ఇసుకను తరలించే వారు, అలాగే డంపులు ఉంచిన భూమి యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

# నాటు వేసిన ఎస్సై సౌజన్య



**నేటి సాక్షి, బెజ్జంకి:** ఇటీవల చైన్ స్నాచింగ్, దొంగతనాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, బెజ్జంకి ఎస్ఐ బోయినీ సౌజన్య ముత్తన్నపేట గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తూ వరినాట్లు వేస్తున్న మహిళల వద్దకు వెళ్లారు. వారి పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, స్వయంగా వరినాటులో పాల్గొనడం ద్వారా సాన్నిహిత్యాన్ని పెంచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూలి పనులకు వెళ్ళేటప్పుడు బంగారు ఆభరణాలు ధరించవద్దని, ఒంటరిగా ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, వెంటనే 100కు కాల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గ్రామాలలో చైతన్యం కల్పించి, దొంగతనాలను నిరోధించడమే తమ లక్ష్యమని ఎస్సై తెలిపారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

## హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై చేవెళ్లలో విద్యార్థుల ధర్నా.



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల న్యూస్ :** పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్స్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. పెండింగ్ లోని రూ.8700 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై ర్యాలీ , రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరేండ్లుగా పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా విద్యార్థు లకు ఇవ్వాల్సిన నిధులపై ఎలాంటి ప్రకటన చేయకపో వడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల క్లాసులు నష్టపోతు న్నారన్నారు. ఇంత జరుగుతున్నా విద్యా వ్యవస్థ పట్ల రేవంత్రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. విద్యారంగానికి పెద్దపీట వేస్తామన్న రేవంత్రెడ్డి.. ఆచరణలో మాత్రం శూన్యమన్నారు. నేటికి విద్యారంగానికి మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ఎండి. సమీర్ , యశ్వంత్,ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి , చరణ్ గౌడ్, మాల చందు,బేగరి తేజ, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు చిరంజీవి, ప్రశాంత్, ఆకాష్, సోఫియాన్, మోసిన్, అజర్, వంశీ, సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు



**నేటిసాక్షి, రాయికల్ :**ఎమ్మెల్సీ కవిత పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం రాయికల్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసారు. బి.ఆర్.యస్ పార్టీ నిజామబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితపై తీన్మార్ మల్లన్న (ఆలియాస్ చింతపండు అనిల్ కుమార్) అనుచిత వాఖ్యలుచేసి, వారి ఆత్మ అభిమానం దెబ్బతీసిలా మాట్లడడాన్ని రాయికల్ మండల, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ పక్షన తీవ్రంగా ఖండిస్తూ, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సుధీర్రావుకు ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ , మాజీ ఎఎంసి ఛైర్మన్ మారంపెల్లి రాణి , మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, సాయికుమార్, వల్లకొండ మహేష్, మాజీ ఎంపిటిసి దొంతి నాగరాజు, మైనార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, నాయకులు భూక్య లక్ష్మి, శ్రీరాముల సత్యనారాయణ, జానా గంగాధర్, ప్రశాంత్ రావు,అడేపు కృష్ణ , లింగం గౌడ్, బాబ్లు,హరీష్ ,తిరుపతి, వినోద్, రాంచంద్రం, మహేష్, అజ్జు, కుమార్,చంద్రయ్య, దారవత్ శ్రీను, రజీనికాంత్, రాజేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం మూటపెల్లి ప్రాథమిక పాఠశాల లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రశాంత్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పూదరి వేణు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తొగరి చిన్న, ఉపాధ్యక్షులు బెక్కం రాకేష్, పాఠశాల చైర్మన్ పందిరి వనిత, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ నెంబర్ గా బుర్ర మల్లేశం




**నేటి సాక్షి, (గన్నేరువరం, బుర్ర అంజయ్య గౌడ్) :** హైదరాబాద్ ఒలంపిక్ భవనంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం ఈసీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ నెంబర్ గా గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన బుర్ర మల్లేశం గౌడ్ ను ఎన్ను కున్నారు. బుర్ర మల్లేశం గౌడ్ కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. తన సేవలను గుర్తించి కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ నెంబర్ గా ఎన్నికైనట్లు తెలిపారు. తన నియమకానికి సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అమిత్ కుమార్ , తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మరియు కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ ని పరామర్శించిన వరంగల్ యం పి కడియం కావ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో ఎంపీ డా. కడియం కావ్య వ్యక్తిగత సహాయకులు చెంగల రవీందర్ తండ్రి కి"శే" చెంగల మొగిలియ్య గౌడ్ ఇటీవల మరణించడంతో సోమవారం వారి స్వగృహానికి చేరుకుని మొగిలియ్య గౌడ్ చిత్ర పటానికి వరంగల్ యం పి డాక్టర్ కడియం కావ్య - డా.నజీర్ దంపతులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్య వర్గం కృషి చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 9న నిర్వహించిన టి యు డబ్ల్యూ జే, ఐ జేయు జిల్లా శాఖ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల చారి, రాష్ట్ర మీడియా సెల్ సభ్యులు టీవీ సూర్యం, దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు ఆదిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా నూతన కార్యవర్గ సభ్యులు పని చేయాలని సూచించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకు న్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతి నెల ఏదో ఒక మండల కేంద్రంలో నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల వరకే విభేదాలు ఉ ంటాయని, ఎన్నికల అనంతరం అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తా మన్నారు. ఈ సమావేశం లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ ఆలీ ఆల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, చింతల నరేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చారు

- బీఆర్ఎస్ పాలనలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారు
- మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, రవీందర్ నాయక్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అమల్లోకి వొచ్చారని మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, ఎంసీ కోటి రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని రెడ్డికాలనీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు పరిపాలన ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు ఆ గ్రామాలకు ఎంత వస్తే, దానికి సరి సమానంగా రాష్ట్ర ప్రభుత్వ నిధులు ప్రతి నెల కేసీఆర్ తప్పకుండా వారికి అందజేసి గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత, అదే విధంగా ఆ కార్మికుల యొక్క జీతభత్యాలు వాటన్నిటిని కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, పరిశుభ్రమైన వాతావరణంలో గ్రామ పరిపాలన కొనసాగిందని అన్నారు. నేడు పరిశుభ్రత అనేది ఏ గ్రామ పంచాయతీలో కూడా కనబడటం లేదని, మోరులు తీసే వాళ్ళు లేరు బల్బులు పోతేబల్బులు వేసేవారు లేరని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కి, మంత్రులకు ఏ సబ్జెక్టు మీద అవగాహన లేదని, ప్రాజెక్టుల మీద లేదని, గ్రామ పరిపాలన మీద లేదని, స్థానిక సంస్థలు వాటి మీద కూడా లేదనీ వాపోయారు. సాగర్ ఎడమ కాలువ నుండి నీటిని మొత్తం కూడా ఖమ్మం పాలేరుకు తరలిస్తా ఉంటే, మన జిల్లాకు భారీ నీటిపారుదుల శాఖ మంత్రి ఉన్నా కూడా, మన ప్రాంత ఆయకట్టు రైతులకు నీరును అందించడం లేదని అన్నారు. త్వరితగతిన మన ప్రాంత ప్రజలకు నీళ్ళని విడుదల చేయాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామన్న ఈ ప్రభుత్వం ఆ మాటను నిలబెట్టుకోవాలని బీసీల పక్షాన మాట్లాడారు. అదేవిధంగా రాష్ట్రంలో పరిపాలన అంతా కూడా అస్తవ్యస్తంగా మారిందని, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వీరి ప్రభుత్వం ఎన్నిక అయి రెండు సంవత్సరాలు కావస్తున్నా, కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, ఎండి మోశిన్ అలీ, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, ఎండి యూసుఫ్, చౌగాని బిక్షం గౌడ్, మట్టపల్లి సైదయ్య యాదవ్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, పేరాల కృపాకర్ రావు, నినావత్ కోటి నాయక్, పూనాటి లక్ష్మీనారాయణ, చిర్రా మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి , హౌసింగ్ పీడీ గణపతిలు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజా వాణిలో మొత్తం 150 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 58, పిడి హౌసింగ్ 25, జి డబ్ల్యూ ఎం సి 13 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 54 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
15 జూలై 2025


# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి వినతి



**విద్యార్థుల సమస్యల పరిష్కారనికై డి ఆర్ ఓ సంగీత కి వినతి పత్రం అందజేసిన పి డి ఎస్ యు నాయకులు**

**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** రంగా రెడ్డి జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు గురించి మేము ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రంగా రెడ్డి మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు మందుల సైదులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో విద్యార్థుల శ్రేయస్సు విద్యా ప్రగతికి సంబంధించి క్రింది అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, పురుష/మహిళా సరియైన సదుపాయలు, సురక్షిత త్రాగునీటి వసతి, లైటింగ్ సదుపాయాలు, డెస్కులు, బల్లలు వంటి మౌలిక వసతులు కల్పించాలి.ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి. వారికి ప్రభుత్వ నియంత్రణ లో ఉండేలా చర్యలు తీసుకోవాలి.పాఠశాలల్లో అధిక ధరలకు పుస్తకాలు, నోటుబుక్కు, బ్యాగులు, బెల్టులు లాంటి వస్తువుల అమ్మకాన్ని నియంత్రించాలి. విద్యార్థులు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించాలి. అనుమతులు లేకుండా అకాడమీ పేరుతో నడుస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలు పై కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధన బోధనేతర సిబ్బందిని తక్షణమే నియమించాలి.సంక్షేమ హాస్టల్స్ ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటిని శాశ్వతమైన సొంత భవనాలుగా అభివృద్ధి చేయాలి. హాస్టళ్లలో పౌష్టికాహారం, ఆరోగ్యపరమైన వాతావరణం, తగిన మానసిక మద్దతు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేయాలి.కళాశాల స్థాయిలో విద్యార్థులకు ఉద్యోగావకాశాలు, కెరీర్ గైడెన్స్, టెక్నికల్ స్కిల్స్ ట్రైనింగ్ కార్యక్రమాలను ప్రారంభించాలి.జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ఉపయోగపడే చదువుకోడానికి గ్రంధాలయాలు (లైబ్రరీలు), ఇంటర్నెట్ యాక్సెస్ సెంటర్లు, మరియు ఒదిగిన చదువు గదులు ఏర్పాటు చేయాలి.దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక వసతులు (రాంపులు, స్పెషల్ బెడ్స్, అంగవైకల్య బస్సులు) అందేలా చర్యలు తీసుకోవాలి.ఈ అంశాలపై స్పందిస్తూ మీ విభాగం నుండి తక్షణమే చర్యలు తీసుకుని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి మద్దతు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కె వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరుకు కోయిల్ సాగర్ నుండి సాగునీరు



**ఫలించనున్న ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డిల కృషి**

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 14 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ నుండి పాలమూరుకు మండలానికి సాగునీరు రాబోతుంది. దీనికిగాను ప్రతిపాదన కూడా సిద్ధ మవు తున్నాయి. ఇందుకు సర్వే కూడా దాదాపు చివరి దశలో ఉంది. మహబూబ్ నగర్ మండలానికి పుష్కలంగా సాగునీరు అందించాలన్న ఉద్దేశమే దీని లక్ష్యం. సొంత మండలం కావడంతో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి పట్టుబట్టి ఎలాగైనా దీనిని సాధించాలని కృత నిక్షయంతో ఉన్నారు. మల్లు నరసింహారెడ్డి కోరిక మేరకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సర్వే పనులు కూడా దాదాపుగా చివరి దశలో ఉన్నాయి. తయారు చేస్తున్న ప్రతిపాదనల ప్రకారం కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి పాలమూరు మండలానికి సాగు నీరు అందించడానికి ప్రాజెక్టు సమీపంలోని ధన్వాడ మండలం కొండాపూర్ వద్ద లిఫ్టు ఏర్పాటు చేయనున్నారు. అక్కడినుండి పాలమూరు మండలానికి సాగునీటిని అందించనున్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృషి కూడా చాలా ఉంది. ఇది కార్యరూపం దాల్చితే మహబూబ్ నగర్ మండలంలోని దాదాపు 31 చెరువులకు, దేవరకద్ర మండలంలోని 1 చెరువుకు పుష్కలంగా సాగునీరు 100 నుంది.కొండాపూర్ లిఫ్టు నుండి మహబూబ్ నగర్ మండలంలోని చౌదర్ పల్లి, మనికొండ, రామచంద్రపూర్, మాచన్ పల్లి, కోటకద్ర, పోతన్ పల్లి లతోపాటు దేవరకద్ర మండలంలోని వెంకటయ్య పల్లి గ్రామాలలోని చెరువులకు సాగునీటిని అందించ ̆నున్నారు. దాదాపుగా 1082 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రతిపాదనలు కూడా సిద్ధ మవుతున్నాయి దీనికి సంబంధించిన ప్రతిపాదనలు త్వర లో ముఖ్యమంత్రి వద్దకు చేరనున్నాయి. ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంబడే దీనికి నిధులు మంజూరు కానున్నాయి. సమస్యను చెప్పిన వెంబడే స్పందించిన మహబూబ్ నగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డిలతో పాటు సంబంధిత మంత్రి, అధికారులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రగిరిలో వైసీపీ నేత జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి మండలం, శానంబట్లకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మృదు స్వభావి, స్నేహశీలి శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైసీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తూ శంకర్ యాదవ్ అందరి మన్ననలు పొందారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రసంశలు అందుకుంటున్నారని కొనియాడారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా చిరునవ్వుతో స్పందిస్తూ, ఆపాయ్యతను పంచుతూ ఉన్నంతలో నలుగురికి సాయం చేయాలన్న శంకర్ యాదవ్ తపన ఆయనను గొప్ప నాయకుడిని చేసిందన్నారు. పదవులు కోసం పరుగులు పెట్టడం కాదు... ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం నిజమైన నాయకుడికి ఉండే లక్షణం అని బలంగా నమ్మే వ్యక్తి శంకర్ యాదవ్.. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి నిస్వార్థంగా పనిచేస్తున్న శంకర్ యాదవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి, పాకాల చరణ్ రెడ్డి,ఒంటి శివశంకర్ రెడ్డి, దెయ్యాల మాధవరెడ్డి, మధన్ మోహన్ రెడ్డి, అగరాల దేవరాజులు రెడ్డి, మల్లం రాజశేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి, అగరాల భాస్కర్ రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పఠాన్ రహీం,కోటీశ్వర రెడ్డి, మించల ప్రవీణ్ కుమార్, సూరి, నితీష్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, మస్తాన్ ,చెంగల్ రాయలు యాదవ్, వెంకట రత్నం యాదవ్, అమర్నాథ్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తొండవాడ, శానంబట్ల అభిమానులు పాల్గొన్నారు

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక విడుదల



**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక విడుదల చేసిన జిల్లా పాలన అధికారి సిక్త పట్నాయక్**

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 14 :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక ను జిల్లా కేంద్రం కలెక్టర్ ఛాంబర్లో విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడి మధ్యలో మానేసిన వారికి మరియు పదవ తరగతి ఫెయిల్ అయ్యి 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే సువర్ణ అవకాశం, 15 సంవత్సరాల నుండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం లేదా ఇంటర్మీడియట్ మానేసిన వారికి మరియు ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉంటుందని మహిళలకు పలు వృత్తి విద్య వ్యాపార రంగాల్లో ఉన్నవారికి ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు వివిధ సంఘ సభ్యులకు మరియు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది ఒక చక్కటి అవకాశం అని అన్నారు అడ్మిషన్ పొందిన వారికి సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహిస్తారు సరళమైన సర్వత్రిక విద్యా విధానం, వృత్తి విద్య ఒక సబ్జెక్టుగా ఎంపిక చేసుకునే అవకాశం కూడా ఉంటుందని ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఏవైనా ఐదు సబ్జెక్టులో కోడ్స్ పూర్తి చేయొచ్చని తెలిపారు మహిళలకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్ లకు మరియు మాజీ సైనికఉద్యోగాల పిల్లలకు ఫీజు రాయితీ కలదని ఇందుకు గరిష్ట వయసు పరిమితి లేదని అన్నారు అదేవిధంగా ఉల్లాస్ నవభారత సాక్షారత కార్యక్రమం లో భాగంగా జిల్లాలో అవగాహన కల్పించడం జరుగుతుందని కనీసం చదవడం రాయడం అంకెలు గుర్తించడం మరియు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం విధానాలతో అక్షరాస్యత కార్యక్రమం అమలు చేయబడతాయని తెలియజేశారు అందులో భాగంగా బడి మానేసిన విద్యార్థులని గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ చేయించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డా గోవింద రాజు మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కేంద్రాలలో అడ్మిషన్ జరుగుతున్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అడ్మిషన్ కోసం జిల్లాలోని ఆయా సెంటర్లలలో సంప్రదించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎ ఎం ఓ విద్యాసాగర్,మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, డి ఎస్ ఓ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి**




**నేటి సాక్షి నారాయణపేట, జూలై 14 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలను గుర్తించడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల అధ్యక్షులు వీరన్న, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, గ్రామ మాజీ ఎంపిటిసి సీమ గోపాల్, మండల నాయకులు రామకృష్ణారెడ్డి, ఎల్ రాములు, రాఘవేంద్ర, నాగరాజు, గోవర్ధన్, బొంత మొగులయ్య, ఆంజనేయులు, గొల్ల రాజు, రామకృష్ణ, ఆనంద్ కుమార్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల బారిన పడొద్దు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్ ఎడ్యుకేషన్ సెంటర్ నందు ప్రోగ్రాం చేశారు. సుబేదారి ఎస్సై సుమన్, మరియు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని పలు అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. అలాగే స్టూడెంట్స్ తొ గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగ ఉంటామని ప్రతిజ్ఞ చేసినారు. ఈ కార్యక్రమానికి సుబేదారి ఎస్సార్ ఎడ్యుకేషన్ సెంటర్ ప్రిన్సిపాల్ రాజి రెడ్డి, సుబేదారి ఎస్సై లు, సుమన్, ప్రకాశ్ రెడ్డి, కాలేజ్ స్టాఫ్ రమేష్, సతీశ్, అధ్యాపక బృందం, బ్లూ కోట్ హెడ్ కానిస్టేబుల్స్ కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏ ఎస్ ఐ నాగమణి, సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య పి సి పూల్ సింగ్, హెచ్ జి ఎస్ శ్రీనివాస్, నారాయణ విక్రమ్ రాజు, చిరంజీవి, మరియు కాలేజ్ స్టూడెంట్స్ మరియు ఇతరులు, మొత్తం 400 మంది పాల్గొన్నారు.

# కోట శ్రీనివాస్ రావుకి సాగంటి మంజుల చిత్ర నివాళి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** హనుమకొండ గోపాలపురానికి చేందిన ప్రముఖ ఆర్టిస్ట్, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ సాగంటి మంజుల ఇటీవల స్వర్గస్తులైన సినిమా రంగ ప్రముఖ విలక్షణ నటుడు కోట శ్రీనివాస రావుకి తన చిత్రం తో నివాళి అర్పించింది. అలాంటి నటుణ్ణి కోల్పోవడం సినిమా రంగానికి తీరని లోటని అన్నారు. ఎక్కడున్న వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :**కేటి దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో బ్యాంక్ మేనేజర్ వికాస్ రతన్ అధ్యక్షతన జన సురక్ష క్యాంప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. , పి ఎం ఎస్ బి వై పి ఎం జె జె బి వై ఏ పీ వై ఇన్సూరెన్సు ప్రతి ఒక్కరు చేయించుకోవాలన్నారు. అలాగే అపరిచితుల నుంచి వచ్చే లింక్స్ క్లిక్ చేయవద్దన్నారు. ఏదైనా సైబర్ నేరానికి గురైతే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి కౌన్సిలర్ అనూష, ప్రకాష్, వీరేష్, మినీ బ్యాంక్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.